ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల సమస్యలను సమర్ధవంతంగా ప్రస్తావించేందుకు పక్షపాతం లేని ప్రజా వేదికలుగా చట్టసభలు ఉండాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 5,400కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

3. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే అరెస్టు పట్ల ఆ దేశంలోని ప్రతిపక్షా లు తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి.

4. రాజస్థాన్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలతో పాటు ఉత్తర భారత దేశ వ్యాప్తంగా రాగల 24 గంటల్లో భారీ వర్షాపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

**REV DELHI -SPEAKERS CONFERENCE**

ప్రజల సమస్యలను సమర్ధవంతంగా ప్రస్తావించేందుకు పక్షపాతం లేని వేదికలుగా చట్టసభలు ఉండాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు. దేశరాజధానిలోని ఢిల్లీ శాసనసభలో రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత స్పీకర్ల సదస్సును ఆయన ఈరోజు ప్రారంభించారు. రాజ్యాంగ పరిషత్ తొలి స్పీకర్ గా విఠల్ భాయ్ పటేల్ ఎన్నిక జరిగి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. స్పీకర్ పదవి హుందాతనాన్ని , చట్ట సభల గౌరవాన్ని పెంపొందించాల్సిన అవసరముందని హోమ్ మంత్రి అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య సాధన ఎంత ముఖ్యమో స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామికంగా దేశాన్ని నడిపించడం కూడా అంతే ముఖ్యమని అమిత్ షా పేర్కొన్నారు. భారత దేశ ఆలోచనావిధానానికి అనుగుణంగా దేశాన్ని ప్రజాస్వామికంగా నడిపించేందుకు విఠల్ భాయ్ పటేల్ కృషి చేశారని గుర్తుచేశారు. సభానియమావళి ప్రకారం చట్ట సభల నిర్వహణ విషయంలో ప్రతి సభ్యుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అమిత్ షా సూచించారు.

**( Byte - Amit Shah)**

ఈ సందర్భంగా పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు మాట్లాడుతూ.... ఈ రెండు రోజుల స్పీకర్ల సదస్సు ఉత్తమ పద్ధతులను నేర్చుకునేందుకు దోహదపడుతుందని చెప్పారు.పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో , పార్లమెంట్, అసెంబ్లీలు కేంద్ర బిందువులని , రెండూ క్రియా శీలకంగా లేకపోతే , ప్రజాస్వామ్యం ప్రమాదంలో

పడుతుందని అన్నారు. పార్లమెంట్ , రాష్ట్ర అసెంబ్లీలు సజావుగా పనిచేయడం చాలా ముఖ్యమైనవి అని రిజిజు అన్నారు.

Byte: కిరిణ్ రిజుజు

ఈ సదస్సుకు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా , ఢిల్లీ ప్రభుత్వ మంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభల స్పీకర్లు , డిప్యూటీ స్పీకర్లు పాల్గొన్నారు . ఈ సదస్సులో విటల్ బాయ్ పటేల్ గౌరవార్థం ఒక స్మారక తపాల బిల్లను కూడా అమిత్ షా విడుదల చేశారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఆయన అందించిన సహకారం, సేవాభావం ప్రజలకు నిరంతరం గుర్తుంటాయని ఈ సందర్భంగా అమిత్ షా కొనియాడారు.

NSD

**PM GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోది రేపటి నుంచి రెండు రోజులపాటు గుజరాత్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి .. అహ్మదాబాద్లో సుమారు 5400 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తన పర్యటన రెండవ రోజు ప్రధానమంత్రి.. హంసల్పూర్ లోని హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రిక్ తయారీ నీ, వంద దేశాలకు బ్యాటరీ విద్యుత్ వాహనాలు ఎగుమతుల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభిస్తారు.

అనంతరం ప్రధానమంత్రి 1400 కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు.విరామ్‌గామ్-ఖుదాద్-రాంపురా రహదారి విస్తరణను మోదీ ప్రారంభిస్తారు. అహ్మదాబాద్-మెహ్సానా-పాలన్‌పూర్ రహదారిపై ఆరు లేన్ల వాహన అండర్‌పాస్‌ల నిర్మాణానికి , అహ్మదాబాద్-విరామ్‌గామ్ రహదారిపై రైల్వే ఓవర్‌బ్రిడ్జికి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తారు.

NSD

**EC- BIHAR**

బీహార్ రాష్ట్ర ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను తెలియజేసేందుకు ఇప్పటివరకు 98 శాతం ఎక్కువ మంది ఓటర్లు పత్రాలు సమర్పించారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ గడువు మరో ఎనిమిది రోజుల్లో ముగుస్తుందని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా అభ్యంతరాల ను సమర్పించేందుకు కల్పించిన ఈ గడువు ఓటర్ల ముసాయిదా జాబితాలోని తప్పులను సరిదిద్దుకోవడం మాత్రమే కాకుండా , వారి enumeration ఫాములు సమర్పించేటప్పుడు అందించని అవసరమైన పత్రాలు కూడా సమర్పించడానికి వీలు కల్పిస్తుందని కమిషన్ తెలిపింది.

NSD

**BIHAR RAVI SHANKER PRASAD**

ఓటరు అధికార్ యాత్ర సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ , ఆర్జేడీ నాయకుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ నిరాశతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అర్థం లేని

ఆరోపణలు చేస్తున్నారని మాజీ కేంద్ర మంత్రి , బీజేపీ సీనియర్ నాయకుడు , జాతీయ ప్రతినిధి రవిశంకర్ ప్రసాద్ ఈరోజు ఆరోపించారు. పాట్నాలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులకు భారత ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలపై నమ్మకం లేదని , అందుకే వారు ఓటరు జాబితా ప్రత్యేక నవీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిందని , అయితే ఇప్పటివరకు అందిన వాదనలు , అభ్యంతరాలు ఓటరు జాబితా ప్రత్యేక నవీకరణకుపై వారి వాదనలను ధృవీకరించడం లేదని ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ , ఆర్జేడీలకు గణనీయమైన సంఖ్యలో బూత్ స్థాయి ఏజెంట్లు ఉన్నారని , అయితే బీహార్‌లోని ఓటర్ల జాబితాలో నివాసం ఉండని , వలస వెళ్ళిన , మరణించిన వారి ఓటర్లను సూచించే ASD జాబితా గురించి తమ ఫిర్యాదును నమోదు చేయడానికి ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ , ఆర్జేడీ నాయకులు ఎన్నికల సంఘంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ప్రసాద్ విమర్శించారు.

NSD

**REV PM PARKASH PURAB**

శ్రీ గురుగ్రంత్ సాహిబ్ పరకాశ పురబ్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ గురు గ్రంథ సాహిబ్ విలువైన బోధనలు, ఎంతో స్ఫూర్తిదాయకమని కరుణ , వినయం ,సేవ అనే విలువలను గుర్తు చేస్తాయని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టు లో పేర్కొన్నారు. గురు గ్రంత్ బోధనలు మానవాళిలో స్ఫూర్తి ఐక్యత , సామరస్యపు విలువలను పెంపొందిస్తాయని

చెప్పారు.గురు గ్రంథ్ సాహిబ్ చూపిన జ్ఞాన మార్గంలో ఎల్లప్పుడూ పురోగమించాలని, మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

NSD

**SL-OPPOSITION LEADERS**

శ్రీలంకలో మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే అరెస్టు ఆ దేశంలోని ప్రతిపక్షాలను ఏకం చేసింది. పలువురు ప్రతిపక్ష నాయకులు విక్రమసింఘేను అరెస్టును ఖండించారు. "రాజ్యాంగ నియంతృత్వాన్ని ఓడిద్దాం" అనే నినాదంతో ప్రతిపక్ష నాయకులు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వం చట్టాన్ని దుర్వినియోగం చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. విక్రమ సింఘే నిర్బంధం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచేందుకు, ప్రభుత్వ వ్యతిరేకత లేకుండా చేసేందుకు జరుగుతోన్న విస్తృత ప్రయత్నంలో భాగమని వివిధ పార్టీల నాయకులు అన్నారు. మాజీ అధ్యక్షురాలు చంద్రికా బండారు నాయకే కుమారతుంగ అరెస్టు పట్ల తమ నిరసనను వ్యక్తం చేశారు. మాజీ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనతో పాటు ఇతర నాయకులు కూడా విక్రమసింఘేకు మద్దతు తెలిపారు.

NSD

## CRICKET - PUJARA RETIREMENT

భారత స్టార్ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్ ప్రకటించారు. ముప్పై ఏడు ఏళ్ల ఈ బ్యాట్స్‌మన్ దశాబ్ద కాలంగా మనదేశం తరపున అత్యంత విశ్వసనీయమైన నంబర్ 3 క్రీడాకారుడిగా నిలిచారు. 2010లో క్రి కెట్లోకి అడుగు పెట్టిన పుజారా 103 టెస్టులు, 5 వన్డేలు ఆడారు. 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు చేశారు. జూన్ 2023లో ఓవల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో పుజారా చివరిసారిగా ఆడారు.

NSD

## FPIs

ఈ నెలలో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు, భారతీయ రుణ మార్కెట్లలో 6వేల 2వందల 7 కోట్ల రూపాయల పెట్టుబడులను పెట్టారు. కాగా, పెట్టుబడిదారుల గణాంకాల ప్రకారం, ఈ నెల 22వ తేదీ నాటికి భారతీయ ఈక్విటీ మార్కెట్లలో 22 వేల 40 కోట్ల రూపాయల పెట్టుబడులను విదేశీ పెట్టుబడిదారులు ఉపసంహరించుకున్నారు. జూలై నెలలో ఈక్విటీ మార్కెట్ల నుండి ఎఫ్ డీఐలు 17 వేల 7 వందల 41 కోట్ల రూపాయలు ఉపసంహరించుకోగా.. జూన్ నెలలో 14 వేల 590 కోట్ల రూపాయల నికర పెట్టుబడులను పెట్టారు.

NSD

## SPORTS-SHOOTING

కజకిస్తాన్ లోని  షింకెంట్ వేదికగా జరిగిన  16వ ఏషియన్ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలో 50 మీటర్ల , రైఫిల్ విభాగంలో భారత షూటర్ ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ బంగారు పతకాన్ని సాధించారు.  462.5 పాయింట్లతో అయిన అగ్రస్థానంలో నిలిచారు. చైనాకు చెందిన wenyu Zhao 462 పాయింట్ల తో రజత పథకాన్ని సాధించగా , జపాన్ కు చెందిన నయా ఒకడ 445.8 పాయింట్లతో కాంస్య పతకాన్ని సాధించారు.

NSD

**IMD WEATHER**

దేశంలోని తూర్పు రాజస్థాన్ , జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు    రెడ్ అలర్ట్ హెచ్చరిక జారీ చేసింది. తూర్పు మధ్యప్రదేశ్   , గుజరాత్, హర్యానా, చండీగఢ్ , ఢిల్లీ , పంజాబ్ ,ఉత్తరాఖండ్ , పశ్చిమ రాజస్థాన్లనీ పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని    వెల్లడించింది. బీహార్ , చత్తీస్గడ్ , జార్ఖండ్ ,పశ్చిమ బెంగాల్, కొంకన్, గోవా, మద్య మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, సిక్కిం లో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని   వాతావరణ శాఖ పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

NSD

ఇస్రో టెస్ట్

గగనయన్ మిషన్ కోసం పారాచుట్ ఆధారిత డీసెలరేషన్ వ్యవస్థ కు సంబంధించిన మొదటి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ పరీక్ష   IADT-01 ను భారత అంతరిక్షా పరిశోధన సంస్థ - ఇస్రో విజయవంతంగా   నిర్వహించింది. అంతరిక్షం నుండి వ్యోమగాములను

సురక్షితంగా భూమి పైకి తీసుకువచ్చే పారాషూట్ వ్యవస్థలో ఈ పరీక్ష కీలకమైనది. ఇస్రో, భారత వైమానిక దళం , డి ఆర్ డి ఓ , భారత నావికాదళం , సంయుక్తంగా ఈ పరీక్షను చేపట్టాయి. కాగా భవిష్యత్తులో భారత వ్యోమగాముల అంతరిక్ష ప్రయాణానికి మార్గం సుగమం చేసే రెండవ Test Vehicle demonstration - TVD2 మిషన్ కు కూడా ఇస్రో సిద్ధమవుతోంది.

NSD

**ARCHERY**

India's Chikitha Taniparthi has created history by becoming the first Indian female compound archer to secure the Individual Junior World title at the World Youth Championships in Canada today. She defeated Korea's Yerin Park by 142-136 in the compound Under 21 women's gold medal match.

<><><>

**AFZAL/RUPESH/NET/1006**

**NORTH KOREA - MISSILE TEST**

North Korea test-fired its newly improved air defence missiles to assess their combat capability. State media reported that the North Korean President Kim Jong-un supervised the test at different targets yesterday. The firing test came as South Korea and the United States have been conducting their joint military exercise called Ulchi Freedom Shield since last week for a 11-day run.

The Korean Central News Agency (KCNA) said the firing demonstrated the missiles' superior combat capability to promptly

respond to aerial targets, such as attack drones or cruise missiles. <>**AFZAL/RUPESH/IANS/1140**

**CRICKET - PUJARA RETIREMENT**

Indian batter Cheteshwar Pujara announced retirement from all forms of Indian cricket today. The thirty seven year old batsman was India's most reliable No. 3 for over a decade. Pujara has played 103 Tests and 5 ODIs for India after making his debut in 2010, scoring 7,195 test runs at an average of 43.60, including 19 centuries and 35 half centuries. His last Test appearance was in the World Test Championship final against Australia at the Oval in June 2023. <>**AFZAL/RUPESH/IANS/1212**

**SL-OPPOSITION LEADERS**

In Sri Lanka, the arrest of former president Ranil Wickremesinghe has united the opposition in the island nation. Several opposition leaders addressed the media earlier today where they condemned the move by the investigating authorities to arrest Mr Wickremesinghe. Speaking under the theme "Let's defeat the constitutional dictatorship," the parties accused the government of using the law to target political opponents. Leaders from several opposition groups said the detention of Wickremesinghe was part of a broader effort to weaken democratic institutions and silence dissent. Former President Chandrika Bandaranaike Kumaratunga sent a message expressing her opposition to the arrest. Former President Maithripala Sirisena, and other leaders also expressed their support to Mr. Wickremesinghe.

76 year old former President, Mr. Wickremesinghe was remanded by Fort Magistrate's court in a case on charges of misusing state funds during a foreign tour in 2023. He was later admitted to National Hospital where he was shifted to ICU on advice of doctors. <>**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/ MAIL 1319 HRS**

**SANJIO** **EP-I**
**24.08.2025**

**FPIs**

Foreign investors pumped in 6,207 crore rupees into the Indian debt markets this month so far. However, as per the depositories data, foreign portfolio investors, or FPIs, have pulled out 22,040 crore rupees from the Indian equity markets till last week ending on 22nd of August. Reversing three months of positive inflows, FPI had pulled out 17,741 crore rupees from the equity markets in July, but made a net investment of 14,590 crore rupees in June. The inflows stood at 19,860 crore rupees in May, making it the best-performing month of the 2025 calendar year so far.

**<<<>>> AYUSHI/MM/1712 HRS**